## ముందుగా 'షెర్లాక్ హోమ్స్' సృష్టికర్త గురించి—

ఆంగ్ల సాహిత్యంలో-అదీ క్రయిం సాహిత్యంలో-షెర్లాక్ హోమ్సు పాత్ర మరపురానిది. పాఠకులిప్పటికీ హోమ్సు జీవించివున్నట్లే భావిస్తారు. హోమ్స్ పాత్ర చిత్రణ, పరిస్థితులను విశ్లేషించే తీరు, తార్కిక వాదన అమోఘం.

ఇటువంటి మరపురాని పాత్రను సృష్టించిన రచయిత సర్ ఆర్థర్ కానన్ డాయిల్ 1859వ సంవత్సరంలో ఎడింబరో నగరంలో జన్మించాడు. అక్కడే వైద్య విద్య నభ్యసించేడు. చదువు పూర్తయ్యాక ప్రాక్టీస్ పెట్టినకొత్తలో, పేషంట్లకోసం ఎదురుచూసే సమయంలో తోచక రచనలు చేస్తుండేవాడు. అవి పత్రికల్లో పడి డబ్బూ, కీర్తి సంపాయించి పెట్టేయి. కానన్ డాయిల్ ముందు చాలా మంది డిటెక్టివ్ నవలలు రాసినప్పటికీ 'హోమ్సు' పాత్రలోని విశిష్టత పాఠకుల్ని కదలించినంతగా మరేపాత్రా సృష్టింపబడలేదు. తను వైద్య విద్య నభ్యసించేకాలంలో ప్రొఫెసర్‌గా వుండే జోసెఫ్ బెల్ హేతువాదనపట్ల ఆకర్షితుడై అవే లక్షణాల్తో హోమ్స్ పాత్రను కానన్ డాయిల్ సృష్టించేడు.

హోమ్స్ లక్షణాలు, అలవాట్లు కూడా చాలా వింతగా వుంటాయి. అతనికి సంగీతమంటే యిష్టం. ఎక్కువగా ఆలోచనల్తోనే సమయాన్ని గడిపేస్తుంటాడు. అన్ని విషయాల్లోనూ ప్రవేశంవుండటంవల్ల ఎన్నెన్నో విషయాలు అనర్గళంగా మాట్లాడతాడు. కానన్‌డాయిల్ ఈ పాత్రతోపాటు మరో ప్రధాన పాత్రను కూడా సృష్టించేడు.ఆర్మీలో డాక్టర్‌గా పనిచేసి రిటైరయిన డాక్టర్ వాట్సన్ హోమ్స్‌కు చాలా సన్నిహితుడు. హోమ్స్ పరిశోధనలకబ్బురపడే వాట్సన్‌లో నిదానం హెచ్చు— విషయాన్ని గ్రహించడంలో అంతనేర్పు లేక మాటిమాటికీ సందేహ నివృత్తికి హోమ్స్‌ని ఆశ్రయిస్తాడు. హోమ్స్ వివరంగా తన పరిశోధనా విధానాన్ని వాట్సన్‌కు చెప్పటం ద్వారా పాఠకులకు కూడా విషయం అర్థమవుతుంది. ఇంకోలా చెప్పాలంటే వాట్సన్ పాత్ర పాఠకులకు ప్రతిరూపం.

హోమ్స్‌పట్ల విపరీత ఆరాధనా భావాన్ని పెంచుకున్న పాఠకులు 221B బేకర్‌స్ట్రీట్‌లో తమ ఆరాధ్య డిటెక్టివ్ షెర్లాక్ హోమ్స్ నిజంగానే నివసిస్తున్నాడని భావిస్తున్నారు. ఒకానొక దశలో కానన్ డాయిల్ హోమ్స్ పాత్రతో విసుగెత్తి ఒక కేసులో హోమ్స్ బలమైన ప్రత్యర్థి చేతిలో మరణించినట్లు వ్రాస్తే పాఠకులు ఆగ్రహావేశులై రచయితని తిడుతూ వుత్తరాలు రాసేరు. మరిహ తప్పక పాఠకులకోసం కానన్ డాయిల్ మరొక కథ రాస్తూ హోమ్స్‌ని అందులో బతికించేడు. ఆ తరువాత కానన్ డాయిల్ చాలా చారిత్రాత్మక నవలలు రాసినప్పటికీ హోమ్స్ నవలలకున్న పేరు వాటికి రాలేదు.

అటువంటి సజీవపాత్రను సృష్టించిన కానన్ డాయిల్ రచయితగా ధన్యుడు.

# ఎవరుదోషి

### భాగవతుల కృష్ణారావు

నేనూ, నా మిత్రుడూ యూనివర్సిటీ నగరాల్లో పర్యటిస్తున్న రోజులవి.

లైబ్రరీ దగ్గర్లో వున్న గది మాకు యిచ్చేరు.

ఒక సాయంత్రం మా దగ్గరకు సెయింట్ లూక్ కాలేజ్‌లో ట్యూటర్‌గా వుండే హిల్టన్ సోమ్స్ అనే వ్యక్తి వచ్చేడు. సోమ్స్ పొడవుగా, బక్క పల్చగా వుంటాడు. మనిషిలో గాబరా, ఆందోళనా స్పష్టంగా కనపడుతున్నాయి. వస్తూనే నా మిత్రుడు హోమ్స్ చేతులు పట్టుకుని — "మిస్టర్ హోమ్స్! మీరు తప్ప మరెవరూ నన్ను రక్షించలేరు. నేను చాలా చిక్కులో పడ్డాను. దైవికంగా మీరీవూరు రావడం నాకోసమే అన్పిస్తోందిప్పుడు."

నా మిత్రుడు తాపీగా "అయ్యా! నేనిప్పుడు చాలా బిజీగా వున్నాను. మీ పనికోసం మీరు పోలీసుల సహాయం తీసుకోవడం మంచిదని నా అభిప్రాయం" అన్నారు. అయినప్పటికీ సోమ్సు తల అడ్డంగా ఆడిస్తూ "మిస్టర్ హోమ్స్! ఇది చాలా రహస్యంగా జరగవలసిన వ్యవహారం. కాలేజ్ పరువు, ప్రతిష్టలు కూడా ఈ వ్యవహారంతో ముడిపడివున్నాయి. అసలు జరిగిందేమిటో వినండి" అంటూ చెప్పడం మొదలెట్టేడు—

"రేపుదయం కాలేజ్‌లో స్కాలర్‌షిప్‌కోసం ఒక పరీక్ష నిర్వహింపబడుతోంది. ప్రశ్నాపత్రంలో ముందుగా గ్రీకు భాషలో ఒక అనువాదం చేయవలసివుంది. నేను గ్రీకు భాష విభాగం మాసేవాణ్ని కాబట్టి ఈవాళ మూడింటికి ప్రశ్నాపత్రం ప్రూఫులు నా దగ్గరకు వచ్చేయి. ప్రూఫులు దిద్ది, సరిచేసి మళ్ళీ యివ్వాలి నేను. అయితే నాలుగున్నర అవుతున్నా నా పని పూర్తికాలేదు. ఈ లోపున నేను ఒక గంట బయటకు వెళ్ళవలసి వచ్చింది. ముందుగా నేనిచ్చిన మాట ప్రకారం నా స్నేహితుడింటికి వెళ్ళి మళ్ళీ నా గదికి చేరుకునేసరికి మరొక గంటసేపు పట్టింది. నేను నా గది చేరుకుని తాళం తీద్దామని జేబులో చెయ్యిపెట్టేను.

ఆశ్చర్యం!

నా గది తాళం తీసేవుంది. తాళంచెవి కప్పలోనే వుంది.

నాలో గాబరా మొదలైంది.

బహుశా నా పనివాడు బానిస్టర్ నాకోసం 'టీ' తీసుకువచ్చి నేను లేకపోవడం చూసి వెళ్ళిపోయి వుంటాడు. వెళ్ళిపోతున్నప్పుడు ఏ కారణంవల్లో తాళం




వెయ్యటం మర్చిపోయివుంటాడు. హడావుడిగా తలుపులు తెరుచుకుని లోనికి వెళ్ళి టేబిల్‌వైపు చూసేను.

నేననుకున్నంతా అయ్యింది.

టేబిల్‌మీద నేనుంచిన ప్రూఫుల కాగితాలు విర జిమ్మబడి వున్నాయి.

ఒకటి నేలమీద, మరొకటి కిటికీ ప్రక్కనే వున్న టేబిల్‌మీద, మరొకటి యథాస్థానంలోనూ వున్నాయి.

అవి మొత్తం మూడు ప్రూఫులు.

నేను ఆలోచనలో పడ్డాను.

బహుశా పనివాడు బానిస్టర్ వాటిని చూసి వుంటాడా?

కానీ నేను అడిగినప్పుడు తనకేం తెలియదని, నేను లేకపోవటంచూసి 'టీ' తిరిగి తీసుకుపోతూ తాళం వెయ్యడం మర్చిపోయానని అన్నాడు. నాకు బానిస్టర్ పట్ల పూర్తి నమ్మకం వుంది. బానిస్టర్ నా దగ్గర చాలాకాలం నుంచి పనిచేస్తున్నాడు. చాలా విశ్వాసపాత్రుడు. అసలు నేనడిగేసరికే కంగారుపడి స్పృహ తప్పినంతపని చేశాడు. నేనే అతనికి బ్రాందీ కొంచెం యిచ్చి కుర్చీలో కూర్చో బెట్టేను. నేను గదిలో లేకపోవడం, తాళంచెవి అందు బాట్లో వుండడం

గమనించిన ఎవరో గదిలో దూరి ప్రూఫులు చూసివుంటారు. మిస్టర్ హోమ్స్! ఎలాగైనా మీరా విషయాన్ని కనుక్కోవాలి. కాలేజీ పరువు ప్రతిష్ఠల సమస్యయిది. రేపే పరీక్ష ప్రారంభం. చాలా పెద్ద మొత్తం స్కాలర్‌షిప్‌గా ప్రకటించబడింది. అర్హతగలవారికి అంద వలసిన బహుమతి అయోగ్యుల పాలవుతుందని నా భయం. అన్నట్టు యింకో విషయం. నేను గదినంతటినీ పరిశీలిస్తున్నప్పుడు అగంతకుడి గుర్తులు కొన్ని కనుక్కో గలిగేను. కిటికీదగ్గర టేబిల్‌మీద పెన్సిల్ చెక్కిన గుర్తులు, విరిగిన పెన్సిల్ మొన కనపడ్డాయి.

'గుడ్' అన్నాడు షెర్లాక్ హోమ్స్.

"అంతేకాదు. నాకొత్త వ్రాతబల్లమీద మూడంగుళాల మేర కోత గుర్తు కనపడింది. నా టేబిల్‌మీద కూడా ఏదో నల్లని మట్టివుండవంటిది కనపడింది. దానికి ఇసక రేణువులు అద్దినట్లుంది. హోమ్స్! మీరు వెంటనే రంగంలోకి దిగి ఆ తుంటరిని పట్టుకోకపోతే రేపు జరగబోయే పరీక్ష వాయిదా వెయ్యాల్సుంటుంది. కానీ, సరైన కారణం చూపించకపోతేవాయిదా వెయ్యడం సాధ్యంకాదు. దయచేసి మీరెలాగైనా..."హోమ్స్ లేచి ఓవర్‌కోటు వేసుకుంటూ —"మిస్టర్ సోమ్స్ మరేం కంగారు పడకండి. నేను మిమ్మల్ని చిక్కుల్లోంచి తప్పిస్తాను. పరీక్ష అనుకున్నట్లే రేపే జరుగుతుంది."

"కానీ"—

"మరేం విచారించకండి. ఇంతకీ ప్రూఫులు మీ గదికి వచ్చిన తర్వాత మీ దగ్గరికి ఎవరైనా వచ్చారా?"

"ఆఁ. దౌలత్ రాస్ అనే విద్యార్థి పరీక్షకి సంబంధించి కొన్ని ప్రశ్నలడగటానికి వచ్చేడు."

"అతనుకూడా రేపు జరగబోయే స్కాలర్‌షిప్ పరీక్షకు హాజరవుతున్నాడా?"

"ఆఁ"

"టేబిల్‌మీద అప్పటికే ప్రూఫులున్నాయా?"

"ఆఁ. కానీ అవి చుట్ట చుట్టబడి వున్నాయి."

"అయినప్పటికీ వాటిని ప్రూఫులుగా గుర్తుపట్టవచ్చా?"

"ఆఁ"

"మరెవరూ అప్పుడు గదిలో లేరా?"

"లేరు."

"నేరెవరికైనా మీ దగ్గర ప్రూఫులున్నట్లు తెలుసా?"

"ప్రింటర్‌కి తప్ప మరెవ్వరికీ తెలీదు."

"మీ పనివాడు బానిస్టర్‌కి తెలుసా?"

"ఊహు!"

"మీ పనివాడు యిప్పుడెక్కడున్నాడు?"

"పాపం! చాలా భయపడిపోయాడు. బహుశా నేను కూర్చోబెట్టిన ఆ కుర్చీలోనే వుండివుంటాడు."

"తలుపులింకా తీసే వున్నాయా?"

"ప్రూఫుల కాగితాల్ని అప్పుడే భద్రపరిచేను కాబట్టి, మరిహ భయంలేదు."

"పదండి. మీ గది చూద్దాం. వాట్సన్ పద." హోమ్స్ లేచాడు. మేం అనుసరించాం.

** ** ** **

నాలుగంతస్థుల మేడలో కింద గదిలో వుంటున్నాడు మా క్లయింట్. మిగిలిన మూడంతస్థుల్లో ఒక్కో అంతస్థుకి ఒక్కోగదిచొప్పున ముగ్గురు విద్యార్థులు వుంటున్నారు.

ముగ్గురూ రేపు జరగబోయే పరీక్షకు హాజరవుతున్నారు. కింది అంతస్థులో మా క్లయింట్ సోమ్స్ వుంటున్నాడు. మేము ముగ్గురం సోమ్స్ గదిలోకి ప్రవేశించాం.

హోమ్స్ గదినంతటినీ పరిశీలిస్తూ "ఆగంతకుడు ఈ కిటికీదగ్గర వున్న టేబిల్ ఎన్నుకోడానికి కారణం మీరు వచ్చే మార్గం కనపడుతుందనే" అన్నాడు.

సోమ్స్ తలవూగిస్తూ "మీరు చెప్పింది నిజమే. కానీ, నేను పక్క గేటులోంచి ప్రవేశించేనుకాబట్టి అగంతకుడికి నేను రావడం కనిపించి వుండటానికి అవకాశం లేదు" అన్నాడు.

హోమ్స్ బల్లను పరీక్షగా చూసి "యిక్కడ ఏర్పడిన గీతలు యిటునేపు... అంటే..." అని ఎదురుగా చూసి "ఈ గదిలో ఏముంది" అడిగేడు.

"అది నా బెడ్‌రూం" సోమ్స్ జవాబిచ్చేడు.

"ఇప్పటివరకూ అంటే ఈ సంఘటన జరిగిం తర్వాత మీరు బెడ్ రూంలోకి ప్రవేశించలేదా?"

"లేదు"

"అయితే మీరిక్కడే వుండండి. నేను ఓసారి లోపలికి పోయి చూస్తాను" అంటూ నా మిత్రుడు హోమ్స్ లోపలికి నడిచాడు.

అతన్తోపాటే నేనుకూడా లోపలికి వెళ్ళేను.

"ఇక్కడ... ఇదేమిటి " బట్టల బీరువా దగ్గర నేలమీద పడున్న నల్లటి మట్టిముద్దని అరచేతిలోపరీక్షిస్తూ అడిగేడు హోమ్స్ — అది టేబిల్‌మీద యింతకు ముందు సోమ్స్ వర్ణించిన మట్టిముద్దలానే వుంది.

"డియర్ ఫ్రెండ్! అగంతకుడు మీరు రావడం గమనించి హడావుడిగా మీ బెడ్‌రూంలో దాక్కున్నాడు."

హోమ్స్ మాటలువిని ఆశ్చర్యంగా—

"అంటే! అంటే... నేను మా పనివాడు బానిస్టర్‌తో మాట్లాడుతున్నంతసేపూ అగంతకుడు యిక్కడే... ఈ గదిలోనే వున్నాడంటారా?" — సోమ్స్ ప్రశ్నించేడు.

"నిస్సందేహంగా. మరోలా జరిగి వుండటానికి అవకాశం లేదు. మీరు పక్క గేటులోంచి రావడంవల్ల హడావుడిగా తనను పట్టిచ్చే గుర్తులు లేకుండా జాగ్రత్త పడి మీ బెడ్‌రూంలోకి పరిగెత్తేడు.

హడావుళ్లో అతను రాస్తున్న పెన్సిల్ ముల్లు విరిగిపోవడంతో మళ్లీ చెక్కివుంటాడు — ఏదీ..."

## చిటుకులు:




### బొమ్మా - 'బొ'రుసు

కొంత మందిని చూస్తే
—దుస్తులు కనిపెట్టిన వాణ్ణి
నెత్తిన మొట్ట బుద్దేస్తుంది

మరికొంతమందిని చూస్తే
—దుస్తులు కనిపెట్టిన వాడికి
చేయెత్తి మొక్కబుద్దేస్తుంది.

—భండారు పర్వతాలరావు



హైదరాబాద్ నగర గ్రంథాలయంలో ఇటీవల జరిగిన దేవులపల్లి ఉమ్మెత్తల అవార్డు గ్రహీత శ్రీ వై.రామకృష్ణారావు అభినందన సభలో ప్రసంగిస్తున్న సభాసామ్రాట్ కె.వి.భాస్కరరావు,

అంటూ పెన్సిల్ చెక్కినప్పుడు వచ్చిన చెక్కు పొరలు పరిశీలించి ఒక దానిమీద **'NN'** అని వుండటం గమనించి — "ఇదిగో ఈ పెన్సిల్ జాన్ ఫేబర్ కంపెనీ వారు తయారుచేసినది" అన్నాడు

"కానీ ఈ నల్లని మట్టిముద్దలేమిటై వుంటాయి? నన్నెక్కువగా కలవరపెడుతున్న సమస్య అదే."

నేను యథాప్రకారం నా మిత్రుడి వంక, అతని చేష్టల వంక ఆరాధనా పూర్వకంగా చూడసాగేను.

హోమ్స్ అకస్మాత్తుగా సోమ్స్ వంక తిరిగి—

"ఇదే భవనంలో రేపు పరీక్షకు హాజరవబోయే ముగ్గురు విద్యార్థులు వున్నారుకదా?" అన్నాడు.

"అవును" జవాబిచ్చేడు సోమ్స్.

"ముగ్గురిలో ప్రత్యేకంగా ఏ వొక్కరిమీదైనా మీకు అనుమానం వుందా?"

సోమ్స్ ఒక్క క్షణం తటపటాయించేడు.

"రుజవులులేకుండా..."ఏదో అనబోతున్న సోమ్సుని ఆపుతూ,"ముందు మీరు వాళ్ళ గురించి చెప్పండి. రుజువులు సంగతి నేను చూసుకుంటాను."

"సరే. ముగ్గురిలో దిగువనున్నవాడు గిల్‌క్రిస్ట్. అతను మంచి తెలివైన విద్యార్థేకాక గొప్ప ఆటగాడు. ఎన్నోసార్లు కాలేజ్ తరఫున క్రికెట్ మొదలైన ఆటల్లో ప్రాతినిధ్యం వహించాడు - అతని తండ్రి జాబెజ్ గిల్‌క్రిస్ట్ మాత్రం తన ఆస్తినంతట్నీ గుర్రపు పందాల్లో




ఖర్చుచేసి, కొడుక్కి కాణీ మిగల్చలేకపోయాడు.

"ఇహ రెండవ అంతస్థులో భారతీయుడైన దౌలత్ రాస్ వుంటున్నాడు. అతను కూడా చాలా నెమ్మదైన వాడే. తనేమో, తన పనేమో అన్నట్టుంటాడు. అయితే, అతనికి గ్రీకు భాషలో అంత ప్రవేశంలేదు. అయినా, అతనిపని చేస్తాడని నేననుకోను.

ఇహపోతే పై అంతస్థులో వుండే మైల్స్ మెక్‌లారెన్. ముగ్గుర్లోకి అతనే కొంచెం అల్లరివాడు. చదవుమీద ధ్యాస లేదు. ఎప్పుడూ షికార్లు, సినిమాలు.

"అయితే, మీరతన్ని అనుమానిస్తున్నారా?"

"ఆహా. అలాక్కాదు. కానీ ముగ్గురిలో అతను కొంచెం జులాయి వ్యక్తి అని నా వుద్దేశ్యం. గత సంవత్సరం అతన్ని కాలేజ్ నుంచి బహిష్కరించాల్సివచ్చింది కూడా!"

"సరే! ఇహమీ పనివాడి పరిస్థితి ఎలావుందో ఓసారి చూసొద్దాం. పదండి" అంటూ హోమ్స్ లేచాడు.

బానిస్టర్‌కి రమారమి యాభై ఏళ్ళుంటాయి. పొట్టిగా, నున్నగాగీసిన గెడ్డంతో, చింపిరిజుత్తుతో దర్శనమిచ్చాడతను. అతనింకా సంఘటనవలన ఏర్పడ్డ ఆందోళననుంచి తేరుకోలేదు. మొహం బాగా పీక్కుపోయి వుంది. వేళ్ళు వణుకుతున్నాయి.

"నువ్వు తాళంచెవి కప్పులోనే వుంచి మర్చిపోయావెందుకు?" నా మిత్రుడు అడిగేడు.

"నిజమే సార్"

"ప్రూఫులు గదిలోవున్న రోజే ఇటువంటిపొరపాటు జరగడం చాలా దురదృష్టం కదూ."

"నిజం సార్! కానీ యింతకు మునుపు కూడా నేనిలాంటి పొరపాట్లు చాలాసార్లు చేసేను."


"నువ్వు గదిలోకి ఎన్ని గంటలకి వచ్చేవు?"

"సరిగ్గా నాలుగున్నరకి వచ్చివుంటాను సార్."

"ఎంతసేపు ఈ గదిలో వున్నావు?"



## రోణంకి వారి స్మృతులు



# మీరే మంటారు?

నేను చిన్నప్పుడు మా ఊళ్ళోనే మా తండ్రి దగ్గరే నాలుగో తరగతి వరకూ చదువుకున్నాను. ఒకనాడు సూర్యాస్తమయం అయిన తరువాత ఏడు గంటలకు మా దొడ్డమ్మ కొడుకు వచ్చాడు.

"తాతగారింటికి పద. అక్కడ మాంసం వండారు తిందువుగాని" అన్నాడు.

వెంటనే ఒక ఇల్లు దాటి మా తాతగారి రెండో ఇంటికి వెళ్ళాను. నా ఒక్కడి కోసం మాంసం తెచ్చిపెట్టారు. నేను పొంగిపోయి తినేశాను. అంతా తినేసిం తరువాత ఇది కోడి మాంసం అని, మా దొడ్డమ్మ కొడుకు అన్నాడు. నేను బిగ్గరగా ఏడవ నారంభించాను.

నా బాల్యంలో మా కాళింగులు కోడి మాంసం తినేవారు కారు. కోళ్ళను పెంచేవారు కారు. నా జాతి చెడిపోయిందని నేను వెక్కి వెక్కి ఏడ్చాను.

ఆ రోజులలో మా తండ్రి, మా పెద్ద మామ, మరి కొందరు దొంగతనంగా సారా త్రాగి గంజాయి పీల్చి కోడి మాంసం ఆరగించేవారు. ఈ సంఘటన నేను మరచి పోలేను. ఇప్పుడు కోళ్ళు పెంచుతున్నాను. కోడి గుడ్లు, కోడి మాంసం తింటున్నాను. మీరే మంటారు?

"మిస్టర్ సోమ్స్ లేరని తెలియగానే వెంటనే గది లోంచి వెళ్ళి పోయానుసార్."

"టేబిల్ మీదున్న పేపర్లని నువ్వు చూసేవా?"

"లేదు సార్."

"తాళం చెవి ఎలా మర్చిపోయావు?"

"నేను బయటకు వచ్చినపుడు నా చేతిలో టీ ట్రే వుండటంవల్ల తాళంచెవి తీసుకోవడం సాధ్యపడలేదు. మళ్ళీ వచ్చి తీసుకుందాంలే అనుకున్నాను గానీ మర్చిపోయాను"

హోమ్స్ తలపంకించాడు.

"బయటి తలుపులకు స్ప్రింగ్ లాక్ అమర్చి వుందా?"

"లేదు."

"అంటే లోపలున్న వాళ్లెవరైనా తలుపులు తీసుకుని బయటకు వెళ్ళిపోవచ్చుకదా!"

"ఆహా."

"డియర్ ఫ్రెండ్! నాకో విషయం అర్థంకాలేదు. మిస్టర్ సోమ్స్ వచ్చి కాయితాల గురించి నిన్నడిగినప్పుడు నువ్వు స్పృహతప్పినంత పనిచేసావుట."

"నిజమే సార్."

"ఆ పరిస్థితుల్లో నువ్వు యిక్కడున్న యిన్ని కుర్చీలని దాటుకుని కిటికీ దగ్గరున్న ఈ కుర్చీలో కూలబడటానికి కారణం చెప్పగలవా?"

బానిస్టర్ మొహం క్షణంసేపు రంగుమారింది.

"ఆ సమయంలో... ఆ టైములో నాకు ఆ విషయం అంతగా స్ఫురించలేదు" మెల్లిగా అన్నాడు బానిస్టర్.

"సరే. మిస్టర్ సోమ్స్! పదండి బయటకు వెళదాం"

హోమ్స్ గదివదిలి బయటకు నడిచేదు. నాతోపాటే సోమ్స్ కూడా నా మిత్రుడ్ని అనుసరించేదు.

ముగ్గురి గదులవేపు చూస్తూ — "మిస్టర్ సోమ్స్! మన పక్షులు మూడూ గూళ్ళలోనే వున్నాయి. ఓసారి పలకరిద్దామా?" సాలోచనగా ప్రశ్నించేడు నా మిత్రుడు.

"పదండి" సోమ్స్ దారితీసాడు.

"దయచేసి పేర్లు, పరిచయాలు వంటి తతంగాలు పెట్టకండి."

సోమ్స్ తలవూపేడు.

ముందు గిల్‌క్రిస్ట్ గది చేరేము.

పొడవుగా, బక్కపల్చగా, అందంగా వున్న యువకుడు గిల్‌క్రిస్ట్ మాకు స్వాగతం చెప్పేడు.

గిల్‌క్రిస్ట్ గది చాలా అందంగా అలంకరింపబడి వుంది. అతని అభిరుచిని నా మిత్రుడు చాలా మెచ్చుకున్నాడు.

అయితే, ఏదో రాయడానికి ప్రయత్నించిన నా మిత్రుడి పెన్సిల్ ముల్లు విరిగిపోయింది. గిల్‌క్రిస్ట్‌ను అడిగి పెన్సిల్ తీసుకున్నాడు.

ఇదే అనుభవం భారతీయ విద్యార్థి గదిలోకూడా నా మిత్రుడికి కలిగింది.

భారతీయ విద్యార్థి దౌలత్ రాస్ చాలా నెమ్మదైనవాడు. పొట్టిగా వున్నాడు.

మూడవ విద్యార్థి మైల్స్ మెక్‌లారెన్ దర్శనం మాత్రం మాకు దొరకలేదు. అతను చాలా దుడుకువాడ్లా వున్నాడు. మేం వెడితే తలుపులుకూడా తీయలేదు.

చేసేదిలేక వెనక్కి వచ్చేశాం.

"అల్లరివెధవ" సోమ్స్ ఏదో అనబోతున్నంతలో, నా మిత్రుడు — "ఇతని ఎత్తు ఎంతో చెప్పగలరా?" అని అడిగేడు.

సోమ్స్ ఆశ్చర్యంగా నా మిత్రుణ్ని చూసి — "ఈ వ్యక్తి దౌలత్‌రాస్‌కన్నా పొడవుగా, గిల్‌క్రిస్ట్‌కంటె పొట్టిగా వుంటాడు. సుమారు ఐదడుగుల ఆరంగుళాలుండొచ్చు."

"ఓ.కె! మిస్టర్ సోమ్స్! గుడ్‌నైట్! మేం సెలవు తీసుకుంటాం!" సోమ్స్ అరిచినంత పనిచేసేడు.

"గురువుగారూ! చంపేసారు! రేపే పరీక్ష. ఏం చేసినా యివాళ రాత్రిలోగానే వెయ్యాలి."

"అదంతా నాకొదిలేండి. రేపు పొద్దున్నే మీ దగ్గరకు వస్తాను. ఏం వెయ్యాల్సిందీ మీకప్పుడే చెప్తాను. అనవసరంగా కంగారుపడకండి. హాయిగా ఈ రాత్రి నిద్ర పోండి. ఆ అన్నట్టు మీ టేబిల్‌మీద దొరికిన నల్లని మట్టిముద్దని నేను తీసుకెడతాను."

ఇద్దరం బయటకు వచ్చేం.

దార్లో నన్నడిగేడు నా మిత్రుడు — "వాట్సన్! నీ వుద్దేశ్యమేమిటి? ఎవరు చేసివుంటారీ పని?"

"ఇంకెవడు? ఆ బుర్ర తిరుగుడు వెధవ మైల్స్ మెక్ లారెన్‌గాడే చేసివుండాలి. అయినా ఆ భారతీయ విద్యార్థి గదిలో ఎందుకు అలా పచార్లు చేస్తున్నాడు. మనల్ని చూడగానే మనవంక అదోలా చూసేడు కదూ!"

"చాలా మంది విద్యార్థులు తాము కంఠస్తం వెయ్యవలసివచ్చేటప్పుడు అలా పచార్లు చేస్తూ చదువుకుంటారు అంతే. రాత్రిపూట ఆ సమయంలో మన ముగ్గుర్ని చూసి మనవేపు అదోలా చూసివుంటాడు. ఇది కాదు నన్ను కలవరపెడుతున్న సమస్య. వాడు... ఆ పనివాడు. బానిస్టర్..."

"నాకు మాత్రం బానిస్టర్‌పట్ల రవ్వంత అనుమానం కూఢా లేదు. వాడు పూర్తిగా నమ్మకస్థుడు."

"బానిస్టర్ ఏదో దాస్తున్నట్లు నాకు అనుమానంగా వుంది. సరే పద పోయి ఆ కనపడే దుకాణంలో పెన్సిళ్ళ గురించి అడుగుదాం."

అక్కడ నాలుగు స్టేషనరీ షాపులున్నాయి.

నలుగురూ కూడా నా మిత్రుడు చూపించిన రకం పెన్సిళ్ళు ఆర్డర్ చేస్తే తెప్పించగలమన్నారు. అవి అసాధారణమైన సైజువి కాబట్టి వాటిని స్టాకులో వుంచమని చెప్పేరు.

'పద వాట్సన్. వున్న ఒకే ఒక ఆధారం కూడా ఏపనీ చెయ్యలేదు" నా మిత్రుడు అన్నాడు.

ఇద్దరం మా గదిలోకి చేరుకున్నాం.

** ** ** **

మర్నాడు తెల్లవారుఝామున ఎనిమిది గంటలకి హోమ్స్ నన్ను పలకరించాడు.

"డియర్ వాట్సన్! పదపద! మన మిత్రుణ్ని ఓసారి పరామర్శించాలి. పాపంగాబరా పడిపోతుంటాడీపాటికి."

"అంటే. అంటే... దోషి ఎవరోతెల్సిపోయిందా?"

అడిగేను.

"ఆహా! కొంతవరకూ."

"ఈ రెండు మూడు గంటల్లో ఏ మాత్రం రుజువులు సంపాదించేవు మిత్రమా?"

"సంపాదించేను వాట్సన్. పొద్దున్నే ఆరు గంటలకి లేచి ఓ రెండు గంటలసేపు శ్రమపడ్డాను. ఐదు మైళ్ళు నడిచివెళ్ళేను. ఇదిగో ఇటు... నా అరచెయ్యి చూడు..." అంటూ అరచెయ్యి ముందుకి చాపేడు. హోమ్స్ అరచేతిలో మూడు నల్లని మట్టిముద్దలు.

"అదేమిటి. నిన్న నీ దగ్గర రెండే వుండాలికదా!" అడిగేను.

"అవును. కొత్త రుజువుని యిప్పుడే రెండు గంటల శ్రమలో సంపాదించేను. మొదటి రెండూ కూడా అక్కడి నుంచే వచ్చివుండాలి. పద. పద. మన క్లయింట్ పాపం బెంబేలెత్తిపోతూ వుంటాడు."

మమ్మల్ని చూడగానే నిజంగానే సోమ్స్ మొహం చాటంత అయింది. మాకెదురుగా వచ్చి హోమ్స్‌ని దాదాపు కవుగలించుకున్నంత పనిచేసేడు.

"హమ్మయ్య! వచ్చేరు కదా! ఇంకొద్ది గంటల్లో పరీక్ష ప్రారంభం కాబోతోంది. ఏం చెయ్యమని మీ సలహా?"

"పరీక్ష నిరభ్యంతరంగా జరుగుతుంది" తాపీగా అన్నాడు నా మిత్రుడు.

"అయితే... అయితే... ఆ తుంటరి."

"ఆ తుంటరి పరీక్షకు హాజరవడు."

"ఎవరో కనుక్కున్నారా?"

## నైజం

శంఖులో పోస్తే
నీరు
తీర్థమౌతుంది;
మాలిమి చేస్తే
మృగానికైనా చెలిమి
అర్థమౌతుంది!
చదవేస్తే
మనిషి మనస్సు మాత్రం
స్వార్థమే అవుతుంది!

—వెలివల సాంబశివరావు.

"అనే అనుకుంటున్నాను. కానీ ముందు మనం ధృవపర్చుకోవాలి. పదండి మీ గదిలోకి."

ముగ్గురం గదిలోకి ప్రవేశించాం.

"ఇప్పుడు మనం చిన్న ఇంటరాగేషన్ నిర్వహించాలి. వాట్సన్ నువ్విక్కడ కూర్చో. మిస్టర్ సోమ్స్! మీరు కూడా కూర్చోండి. నేనీమధ్య ఈజీచెయిర్‌లో కూర్చుంటాను. మీ పనివాడు బానిస్టర్‌ని ఓసారి పిలవండి."

సోమ్స్ బెల్ నొక్కాడు.

బానిస్టర్ గదిలోకి వచ్చి వాతావరణం చూసి కొద్దిగా బెదిరేడు.

"బానిస్టర్! ముందు గది తలుపులు మూసెయ్. ఇప్పుడు చెప్పు. నిన్నటి సంఘటన గురించి."

"సార్! నేను నిన్ననే మీకంతా చెప్పానుగదా సార్!"

"నిజమే కానీ నువ్వు నిన్న పూర్తిగా నిజం చెప్పలేదు. ఇప్పుడు చెప్పమని అడుగుతున్నాను."

బానిస్టర్ మొహం తెల్లగా పాలిపోయింది.

నాలుకతో పెదాలు తడుపుకొని "మరేం లేదు సార్" అని నంగిగా అన్నాడు.

"సరే! అయితే నిన్న నువ్వు ఆడిందంతా నాటకమనీ, ఏదో వస్తువుని దాచే ప్రయత్నంలో నువ్వా కిటికీ దగ్గరున్న కుర్చీలో కూర్చున్నావని నేనంటాను. దీనికి నీ సంజాయిషీ ఏమిటి?"

"లేదు సార్."

"అంతేకాదు. మిస్టర్ సోమ్స్ గదిదాటిన వెంటనే నువ్వు బెడ్‌రూంలో వ్యక్తిని బయటకు పంపేవని నేను అంటాను."

"లేదు. లేదు సార్!"

"అబద్ధం చెప్తున్నావు. సరే! నువ్వు యిక్కడే వుండు. మిస్టర్ సోమ్స్ దయచేసి మీరొక్క గిల్‌క్రిస్ట్‌ని ఓసారి పిల్చుకువస్తారా?"

సోమ్స్ లేచి బయటకు నడిచేడు.


# దోమల వల్ల మీ నిద్ర పాడవుతోందా?




BALSARA
ఓడోమాస్
దోమల పాలిట శత్రువు

CHAITRA-B BLS 546 TEL

# పరిశోధన!

ఎక్స్‌రే కళ్లతో ఎగాదిగా చూడు
నీ హృదయాంతరాళంలో
ఆ చీకటి వలయంలో
వెలుగురేఖ ఉందోలేదో

హెలికాప్టర్ పై నుండి ఇట్టెగమనించు
ఈ అణుయుగారణ్యంలో
ద్వేషాగ్ని జ్వాలల్లో
శాంతిపావురం ఎగిరేనే లేదో

టెలిస్కోపుతో తిలకించు
భౌతిక వాద ఆకాశంలో
రాలిపోవు తారకలెన్ని వున్నాయో
ఉదయతార అసలుందో లేదో

సెటిలైట్ పంపి సరిగా శోధించు
ప్రస్తుత ఈ ర్వాగ్ని గోళంలో
హింసాజ్వలిత విశ్వాంతరాళంలో
కరుణాంతరంగగంగ ఉందోలేదో

సబ్‌మెరైన్‌లో చక్కగా పరిశోధించు
విశ్వాంబుధి ఆవలలోతుల్లో
నశ్వర సుఖవైభవ వీధుల్లో
తృప్తిముత్యం ఉందోలేదో

బైపాస్ ఆపరేషన్ చేసి పరికించు
స్వార్థ హృదయ రుధిరంలో
దిగులు గుండె లోతుల్లో
త్యాగ ధమని ఉందోలేదో

కంప్యూటర్ని ఖచ్చితంగా అడిగి చూడు
ఈ ప్రపంచపు వింత భాషల్లో
ఉపయోగితా వాద వేద ఘోషల్లో
పరాజితుల ఘోష వుందోలేదో

రాడార్ని రమ్మని కనుక్కో
మతోన్మాద సాగరంలో
కల్లోలపు అలల కౌగిట్లో
కులవ్యవస్థ నౌక మునిగిందో లేదో

—చెన్న కేశవ

కొద్ది క్షణాల తర్వాత హోమ్స్ వెంట గిల్‌క్రిస్ట్ ప్రవేశించి మా అందరి వంక ఆశ్చర్యంగా చూసేడు. అతని చూపులు మూలనున్న బానిస్టర్‌మీద క్షణంసేపు వాలి మౌనంగా ప్రశ్నించాయి.

"దయచేసి తలుపులు మూయండి". తలుపులు మూయబడ్డాయి.

"ఇప్పుడు చెప్పు మిస్టర్ గిల్‌క్రిస్ట్! ఇక్కడెవరూ లేరు! మనం తప్ప పైవాళ్ళ కీవిషయం తెలీదు. ఇంతటి నీచమైన పని నిన్న ఎందుకు చేసేవు."

గిల్ మొహం క్రోధంతో ఎర్రబడింది. క్రూరంగా బానిస్టర్‌వేపు చూసేడు. బానిస్టర్ వణికిపోయాడు.

"లేదు... లేదు... గిల్‌క్రిస్ట్ సార్ ... నేను ... నేనేం చెప్పలేదు."

"నిజం. కానీ ఇప్పుడు నువ్వు నిజం చెప్పేవు." హోమ్స్ నవ్వుతూ అన్నాడు.

"తప్పు ఒప్పుకో గిల్."

కొద్ది క్షణాలకు గిల్ తన ఆవేశాన్ని అదుపులోకి తెచ్చుకున్నాడు. వెనువెంటనేదుఃఖం ముంచుకొచ్చింది.

హోమ్స్ గిల్ భుజం తడుతూ — "ఫర్వాలేదు గిల్. తప్పుచెయ్యడం మానవ సహజం. బాధపడకు. నీ బదులు జరిగిందేమిటో నేనే వివరిస్తాను" అంటూ చెప్పసాగేడు నా మిత్రుడు.

"మిస్టర్ సోమ్స్ నా దగ్గరికి వచ్చి విషయం చెప్పగానే నేనాలోచించాను. భారతీయ విద్యార్థి ప్రూఫులు వచ్చేక గదికి వచ్చినా, చుట్టబడివున్న ప్రూఫులను గుర్తించే అవకాశం చాలా తక్కువ.

ప్రింటర్‌ని అనుమానించడం అర్థంలేనిపని.

ఇహపోతే ఎవరు చేసివుంటారు?

గదిలో ప్రవేశించి వాటిని ప్రూఫులుగా గుర్తించిన అవకాశం ఎవరికుంది?

నేను మీ గది కిటికీని పరిశీలించాను.

ఆరడగుల ఎత్తుగల నేను కొద్దిపాటి ప్రయత్నంతో కిటికీగుండా టేబిల్‌మీదున్న ప్రూఫులు గుర్తించగలను. అనుమానితులు ముగ్గుర్లో గిల్ మాత్రమే పొడవైన వ్యక్తి. అదీకాక ఆటల్లో ఛాంపియన్. అప్పుడు నాకు విషయం లీలగా అర్థమైంది. అసలు జరిగిందిది. ఎప్పటిలాగే గిల్ జంపింగ్ ప్రాక్టీస్ ఆటస్థలంలో చేస్తూ తిరిగి గదికి వస్తుండగా కిటికీగుండా ప్రూఫులు కనబడ్డాయి. అవి ప్రూఫులుగా అతను గుర్తించాడు. చుట్టు తిరిగి మీ గది దాటుతూ తాళంచెవి కప్పులోనే వుండటం గమనించాక అతన్లో దురాలోచన ప్రవేశించింది.'ఒక్కసారి ప్రూఫులు చూస్తే—'

అప్పటికే అతని కాళ్ళకున్న జంగిల్ బూట్ల అడుగుభాగంలో ఆటస్థలంలో జల్లిన నల్లమట్టి ముద్దలు యిరుక్కుని వున్నాయి.

గదిలో ప్రవేశించి కాళ్ళకున్న బూట్లుతీసి టేబిల్ మీద పెట్టేడు.

తరువాత ప్రూఫులను పరిశీలించి తన అనుమానం నిజమేనని తెలుసుకున్నాక వాటిని కాపీ చేయబోయేడు" అని ఆగి—

"గిల్! నువ్వు కిటికీ దగ్గర కుర్చీలో వుంచిన వస్తువేమిటి?"

"గ్లోవ్స్"— సమాధానమిచ్చేడు గిల్.

విజయగర్వంతో బానిస్టర్ వంక చూసేడు నా మిత్రుడు. మళ్ళీ తన కథనం కొనసాగించేడు.

"చేతికున్న గ్లోవ్స్ తీసి కిటికీదగ్గర కుర్చీలో వుంచేడు. టేబిల్‌మీద ప్రూఫులను తీసి ఒకదాని తరువాత యింకొకటి కాపీ చేయసాగేడు. కిటికీలోంచి చూస్తే మీరు వచ్చేదీ లేనిదీ కనుక్కోవచ్చు. కాబట్టి, కిటికీదగ్గర టేబుల్‌ని ఎన్నుకున్నాడు. కానీ మీరు పక్కగేటు లోంచి రావడంతో అతని అంచనా తారుమారయ్యింది. తప్పించుకునే హడావుడిలో గ్లోవ్స్ మర్చిపోయి, టేబిల్ మీదున్న జంగిల్ బూట్లను తీసుకుని ఎదురుగా వున్న బెడ్‌రూంలో దూరేడు. అందువల్లే బూటు అడుగున వున్న ముళ్ళు బొడిపెలు గీసుకుని టేబిల్‌మీద ఏర్పడిన కోత బెడ్‌రూం వైపు సూచిస్తోంది. ఇహ ఆ తొందరలో టేబిల్‌మీద వుండిపోయిన నల్లటి మట్టిముద్దను గమనించలేదు. రెండవ మట్టిముద్ద గిల్ దాక్కున్న ప్రదేశంలో బూటు అడుగుభాగం నుండి జారి కిందపడింది. ఇవాళ వుదయమే నేను ఆటస్థలం వేపు వెళ్ళి అక్కడినేల పరీక్షించాను. ఈ నల్లటి మట్టిని అక్కడ జంపింగ్‌పిట్‌గా ఏర్పాటుచేసేరు. ఆటగాళ్ళు జారిపడకుండా దానిమీద ఇసుక జల్లబడింది. సరిపోల్చటానికి వీలుగా నేనో మట్టిముద్ద అక్కడి నుండి తెచ్చాను. ఏం! మిస్టర్ గిల్‌క్రిస్ట్! నేను చెబుతున్నదంతా నిజమేనా?"

తలకిందకు దించుకున్న గిల్ — "నిజమే సార్" అన్నాడు బలహీనంగా. హోమ్స్ ఆశ్చర్యంగా, కోపంగా గిల్ వేపు చూస్తూ — "దీనికి నీ సంజాయిషీ ఏమిటి?" అన్నాడు.

"సార్! ఈ పరీక్షకు నేను హాజరు కాదల్చుకోలేదు. గత రాత్రంతా ఆలోచించి ఈ నిర్ణయానికొచ్చాను. రొడీషియన్ పోలీసు విభాగంలో నాకు జాబ్ వచ్చింది. ఇవాళే నేను సౌత్ ఆఫ్రికా బయల్దేరుతున్నాను." నెమ్మదిగా చెప్పాడు గిల్.

ప్రశంసాపూర్వకంగా గిల్‌వంక చూసేడు హోమ్స్.

హోమ్స్ బానిస్టర్‌వేపు తిరిగి — "కానీ నాకో విషయం అర్థం కావడంలేదు బానిస్టర్. నువ్విదంతా ఎందుకు చేసేవు?"

బానిస్టర్ కళ్ళు తుడుచుకుంటూ జవాబిచ్చేడు —

"సార్! ఈ గిల్ క్రిస్ట్ తండ్రిగారి దగ్గర నేను చాలా కాలం పనిచేసేను. ఆయన పోయాక నేను ఈ కాలేజీలో నౌకర్‌గా చేరేను. అయినప్పటికీ నా యజమానిపట్ల నా విశ్వాసం చెదిరిపోలేదు. నిన్న నేను వచ్చేసరికి కుర్చీలో నా చిన్న యజమాని గ్లోవ్స్ కనిపించాయి. పరిస్థితి అర్థమైంది. వెంటనే వాటిని దాచే ప్రయత్నంలో ఆ కుర్చీలో కూలబడ్డాను. మిస్టర్ సోమ్స్ వచ్చారు. నన్ను చూసి జాలిపడి నాకు కొంచెం బ్రాందీ యిచ్చి మీ దగ్గరకు వెళ్ళేరు. ఆ సమయంలో గిల్ వచ్చి నాకు జరిగినదంతా చెప్పేడు. చెప్పండి సార్! ఆ పరిస్థితిలో నేను చేసింది తప్పంటారా?"

హోమ్స్ తలపూగించి — "సరే అయిందేదో అయింది. వాట్ మై డియర్ క్లయింట్! మీ సమస్య తీరిందనుకుంటాను. ఇహ మమ్మల్ని శెలవు తీసుకోడానికి అనుమతిస్తే — పదపద వాట్సన్! కడుపులో ఎలకలు పరిగెడుతున్నాయి. పొద్దుట్నుంచీ ఏమీ తినలేదు. రా! రా!!" అంటూ గది బయటకు దారితీసేడు. నేను ఎప్పటిలాగే నా మిత్రుడిని ఆరాధనా పూర్వకంగా అనుసరించేను.